RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 229 పేజీలు - 08 శనివారం 12 జులై 2025

## కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

- కిడ్నీలు పనిచేయని వారు 9 మంది
- హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై11:** కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు. మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు- వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు- వైద్యులు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదివి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై11:** హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్‌ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల మిగతాది 2లో...



# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు


- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 11:** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని మిగతాది 2లో...

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు

# హరీష్ రావు

- కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై11:** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసారు మిగతాది 2లో...



# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

2లో

మోహన్ భగవత్ వ్యాఖ్యలు


మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



2లో

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



2లో

# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హొటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 11:**


హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హొటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా



మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్



2లో

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం




జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతు




న్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకో వడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడు తున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకో వడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీ కరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయా ణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.


## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ- ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే... సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మిడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ- ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

## బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 11:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారుకవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

- రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 11:** బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

### పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

### అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**తొలి అక్షరం/అమరావతి,జులై 11:** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 11:** తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

## 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

### మోహన్ భగవత్ వ్యాఖ్యలు

### మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

### భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 11:** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**తొలి అక్షరం/తిరుమల,జులై11:** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# సీజనల్ వ్యాధులకు హోమియో వైద్యం

**● డా.జి దుర్గాప్రసాద్ రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై11:** వర్షాకాలం అనేక ఆరోగ్య సవాళ్లను వెంట తెస్తుంది. ఈ సమయంలో ఇన్ఫెక్షన్లు, అలర్జీలు, జీర్ణ సమస్యలు వంటివి అధికమవుతాయి. వాతావరణంలో పెరిగిన తేమ, ఉష్ణోగ్రతలలో హెచ్చుతగ్గులు, నీరు నిలిచిపోవడం, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ, మరియు వ్యాధులను వ్యాపింపజేసే దోమల పెరుగుదల వంటి కారణాల వల్ల అనేక వ్యాధులు ప్రబలతాయి.వర్షాకాలంలో ప్రబలే ప్రధాన వ్యాధులువర్షాకాలంలో సాధారణంగా కనిపించే వ్యాధులను మూడు ప్రధాన విభాగాలుగా విభజించవచ్చు: **నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు:టైఫాయిడ్:** సాల్మొనెల్లా టైఫై బ్యాక్టీరియా వల్ల కలుషితమైన ఆహారం,నీటి ద్వారా వ్యాపిస్తుంది.అధిక జ్వరం,తలనొప్పి,కడుపు నొప్పి,బలహీనత దీని లక్షణాలు.**కలరా:** విబ్రియో కలరే అనే బ్యాక్టీరియా వల్ల కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది.తీవ్రమైన విరేచనాలు, వాంతులు దీని ప్రధాన లక్షణాలు.**కామెర్లు (హెపటైటిస్ ఎ,బి,ఇ):** కాలేయానికి సంబంధించిన ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు నీటి కాలుష్యం వల్ల సర్వసాధారణం. కామెర్లు,జ్వరం, కడుపు నొప్పిని కలిగిస్తాయి. బ్యాక్టీరియా,అమీబాల వల్ల కూడా హెపటైటిస్ సంక్రమించవచ్చు. గ్యాస్ట్రోఎంటెరిటిస్: వైరస్ లేదా ఈ.కోలి బ్యాక్టీరియా వల్ల కడుపు, ప్రేగులలో వాపు వస్తుంది. తరచుగా ఆహార విషతుల్యం లేదా కలుషితమైన నీటి వల్ల విరేచనాలు, వాంతులకు దారితీస్తుంది. **లెప్టోస్పిరోసిస్:** ఈ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కలుషితమైన నీరు లేదా మట్టితో సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది. జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, కొన్నిసార్లు మూత్రపిండాలు లేదా కాలేయం దెబ్బతినడం వంటివి దీని లక్షణాలు.**వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులు: మలేరియా:** అనాఫిలిస్ ఆడ దోమ ద్వారా వ్యాపించే మలేరియా అధిక జ్వరం,చలి,చెమట,తలనొప్పికి కారణమవుతుంది. **డెంగ్యూ:** ఎడిస్ ఈజిప్టీ దోమల ద్వారా సంక్రమించే డెంగ్యూ అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ళు, కండరాల నొప్పి, దద్దుర్లు కలిగిస్తుంది.చికున్‌గున్యా: ఎడిస్ ఈజిప్టీ ఆడ దోమల ద్వారా సంక్రమించే మరొక వైరల్ వ్యాధి. చికున్‌గున్యా అధిక జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పి, శరీర నొప్పులకు దారితీస్తుంది.**శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు: సాధారణ జలుబు, ఫ్లూ:** ఉష్ణోగ్రత, తేమలో హెచ్చుతగ్గుల కారణంగా ఇవి సాధారణం. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ, ముక్కు కారటం, తుమ్ములు వంటి లక్షణాలు కలిగిస్తాయి.వైరల్ జ్వరం: వివిధ వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. **ఇతర ఇన్ఫెక్షన్లు: ఫంగల్ ఇన్ఫెక్షన్లు:** అధిక తేమ అథ్లెట్స్ ఫుట్, రింగ్‌వార్మ్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. ముఖ్యంగా పాదాలు, గజ్జలు, చంకలు వంటి ప్రాంతాలలో ఈ సమస్యలు వస్తాయి. **చర్మ ఇన్ఫెక్షన్లు:** తడి, వెంటిలేషన్ లేకపోవడం వల్ల దురద, దద్దుర్లు,దిమ్మలు వంటి చర్మ ఇన్ఫెక్షన్లు కూడా సాధారణం. **నివారణ చర్యలు: వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండటానికి కొన్ని సాధారణ నివారణ చర్యలు పాటించడం చాలా ముఖ్యం:** శుభ్రమైన, వేడిచేసిన నీరు త్రాగడం.తాజాగా వండిన, వేడి ఆహారాన్ని తినడం.వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం (తరచూ చేతులు కడుక్కోవడం). దోమల పెరుగుదలను అరికట్టడానికి నీరు నిల్వకుండ చూసుకోవడం,నిలిచిపోయిన నీటిని తొలగించడం. రక్షిత దుస్తులు ధరించడం, దోమల వికర్షకాలను వాడటం.ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, వర్షాకాలంలో అనారోగ్యానికి గురయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.**హోమియోపతి వైద్యం – ఒక సమగ్ర పరిష్కారం:** హోమియోపతి వైద్యం రోగి లక్షణాలపై కాకుండా, వ్యక్తి మొత్తాన్ని చికిత్స చేసే సమగ్ర వైద్య వ్యవస్థ. ఇది శరీరం సహజ వైద్య యంత్రాంగాన్ని ఉత్తేజపరచడం ద్వారా పనిచేస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనారోగ్యాలకు మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా, ఇది దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని సమకూరుస్తుంది. వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లకు మీ నిరోధకతను పెంచుకోవడానికి అర్హత కలిగిన హోమియోపతి నిపుణుడిని సంప్రదించడం ద్వారా సహజమైన, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు. వర్షాకాలానికి ఉపయోగపడే కొన్ని హోమియోపతి ఔషధాలువర్షాకాలంలో సాధారణంగా వచ్చే కొన్ని ఆరోగ్య సమస్యలకు ఉపయోగపడే హోమియోపతి ఔషధాలు కింద ఇవ్వబడ్డాయి: **జలుబు, దగ్గుకు:** ఎకొనైట్, అలీయం సిపా, ఆర్సెనికం ఆల్బమ్, బ్రయోనియా, పల్సటిల్ల. **జ్వరాలకు:** రుస్టాక్స్, డల్కామరా, బెల్లడోనా, జెల్సిమియం, యూపటోరియం పర్ఫ్.**కండ్ల కలకకు:** యుఫ్రీసియా.కడుపు ఇన్ఫెక్షన్లకు: నక్స్ వామికా, పోడోఫైలం, ఆర్సెనిక్ ఆల్బమ్.చర్మ సమస్యలకు: సల్ఫర్, గ్రాఫైటీస్, తుజా.హోమియోపతి మందులను స్వీయ వైద్యం కోసం కాకుండా, అర్హత కలిగిన హోమియోపతి వైద్యుడి సలహా మేరకు మాత్రమే ఉపయోగించాలి.వర్షాకాలంలో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పైన సూచించిన నివారణ చర్యలు, తగిన చికిత్సా పద్ధతులను పాటించడం శ్రేయస్కరం అని డా.జి దుర్గాప్రసాద్ రావు తెలిపారు.



# ప్రజల సంక్షేమమే ధ్యేయం

- **ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం**
- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
- **భారీ వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం**
- **4వ డివిజన్‌కు రూ. 4.5 కోట్ల పై చిలుకు నిధులు**
- **అభివృద్ధిపై అవగాహన లేనివారిపై పరోక్ష విమర్శ**
- **ప్రతి అంశంపైనా రాజకీయ ప్రయోజనాలు చూడవద్దు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై11:** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, పార్టీలకు అతీతంగా కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం 4వ డివిజన్‌లోని జ్యోతి బసు నగర్, అక్షర కాలనీలలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.**భారీ వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం:** ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ...ప్రజా పాలనలో భాగంగా గెలిచిన నాటి నుంచి ప్రతిరోజూ రెండు డివిజన్‌లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈరోజు జ్యోతి బసు నగర్‌లో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, అక్షర కాలనీలో ప్రధాన రోడ్డు వరకు రూ. 49.90 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మించిన రోడ్లలో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం:** అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. జీడబ్ల్యూఎంసీ, కేయూడీఏ సహకారంతో అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.శంకుస్థాపన చేసిన అనతికాలంలోనే పనులు ప్రారంభమయ్యేలా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.**4వ డివిజన్‌కు రూ. 4.5 కోట్ల పైచిలుకు నిధులు:** గత 18 నెలల్లో కేవలం 4వ డివిజన్‌లోనే సుమారు రూ. 4.5 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే నాయిని వివరించారు. ఈ నిధులు కాలనీల అభివృద్ధికి, ముఖ్యంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.**అభివృద్ధిపై "విషయ పరిజ్ఞానం లేని వాళ్ల"పై పరోక్ష విమర్శ:** అభివృద్ధి విషయంలో కొందరు "విషయ పరిజ్ఞానం లేని వాళ్లు" అక్కడక్కడ మాట్లాడుతున్నారని ఆయన పరోక్షంగా విమర్శించారు. అన్ని డివిజన్‌లలో తమపై నమ్మకంతో ప్రజలు ఓటు వేశారని, అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో నిధులు మంజూరు చేశామని నాయిని స్పష్టం చేశారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కార్పొరేటర్లకు పార్టీని చూసి నిధులు కేటాయించలేదని గుర్తు చేశారు. తాము మాత్రం ప్రజల అభివృద్ధి ముఖ్యమని భావించి బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల వార్డులలో సైతం సమాన నిధులు కేటాయించినట్లు ఆధారాలతో సహా మీడియా ముందు ఉంచుతానని ప్రకటించారు. కార్పొరేషన్ సమావేశాలలో ప్రజల సమస్యలపై పోరాడకుండా, కొద్దిమంది మాత్రమే రాజకీయ ప్రయోజనాల కోసం సమావేశాలను బహిష్కరించి వెళ్లారని ఎమ్మెల్యే నాయిని విమర్శించారు. తమకు పూర్తి స్థాయి చిత్తశుద్ధి ఉందని, అభివృద్ధికి సంబంధించి సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రతి అంశంపైనా రాజకీయ ప్రయోజనాలు చూడవద్దని ఆయన కోరారు.



# జనాభా నియంత్రణకు సమష్టి కృషి అవశ్యం

**● వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),జూలై 11, 2025:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారదా దేవి అధ్యక్షతన ఒక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సత్య శారదా దేవి మాట్లా డుతూ... జనాభా నియంత్రణ అత్యవసరమని, లేకుంటే భవిష్యత్ తరాలకు మౌలిక వసతులు, ఆరోగ్య రంగంపై ఒత్తిడి, విద్యా వనరులపై ప్రభావం, ఉద్యోగ అవకాశాల కొరత, లింగ అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు తలెత్తుతాయని, వనరులు సరిపోక సమస్యలు ఉత్పన్నమవుతాయని హెచ్చరించారు.జనాభాను నియంత్రణలో ఉంచడానికి బాలికల విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాలను నిర్మూలించడం, గర్భనిరోధక పద్ధతులపై అవగాహన కల్పించడం, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించడం, సామాజిక అభిప్రాయాలను మార్చడానికి ప్రచారం చేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలలో జనాభా పెరుగుదల వలన వచ్చే సమస్యల పైన అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జనాభా నియంత్రణలో కృషిచేసిన వైద్య ఆరోగ్య శాఖలోని సిబ్బందిని సన్మానించారు. అలాగే, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు వెయ్యి రూపాయల బహుమతిని అందజేశారు. జనాభా పెరుగుదలను అరికట్టడానికి వివరించే కరపత్రాన్ని కూడా ఆవిష్కరించారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ....ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్ "శరీరము, మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం" అని గుర్తుచేశారు. ఎంజీఎం వరంగల్ నర్సింగ్ స్కూల్ వద్ద నుండి ఎంజీఎం సర్కిల్ వరకు నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ప్రపంచ జనాభా దినోత్సవం జూలై 11, 1989న ప్రారంభమైందని వివరించారు. ప్రపంచంలో ఇండియానే జనాభాలో మొదటి స్థానంలో ఉందని, దానిని నియంత్రిం చడానికి వైద్య ఆరోగ్య శాఖ ప్రజలలో తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజ యలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ఆర్ఎంఓ డాక్టర్ శశి కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశేష ప్రజాదరణ పొందిన పత్రికగా తొలి అక్షరం

**● తొలి అక్షరం'పత్రికా రంగంలో నూతన ఒరవడి -తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా జాటోత్ రామచంద్రు నాయక్ ప్రశంసలు**

**తొలి అక్షరం/మరిపెడ,జూలై11:** ఇటీవల కాలంలో పత్రికా రంగంలో సంచలనం సృష్టిస్తూ, అతి తక్కువ సమయంలోనే విశేష ప్రజాదరణ పొందిన పత్రికగా 'తొలి అక్షరం' నిలుస్తోందని తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా జాటోత్ రామచంద్రు నాయక్ కొనియాడారు.పత్రికా రంగంలో 'తొలి అక్షరం' సాధించిన చారిత్రక గుర్తింపు అత్యంత అభినందనీయం అని తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా జాటోత్ రామచంద్రు నాయక్ పేర్కొన్నారు.సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర ప్రభుత్వ అధికారిక సంస్థ అయిన ఆర్ఎన్ఐ (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా) నుండి 'తొలి అక్షరం' పత్రికకు అధికారిక గుర్తింపు లభించడం తెలుగు రాష్ట్రాల పత్రికా రంగానికి ఒక గొప్ప శుభవార్త అని ఆయన అన్నారు.ముఖ్యంగా, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అనే మూడు భాషల్లో ఒకేసారి పత్రిక ప్రచురణకు అనుమతి పొందడం పత్రికా రంగంలోనే ఒక అరుదైన, గౌరవనీయమైన మైలురాయి అని తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా జాటోత్ రామచంద్రు నాయక్ ప్రశంసించారు.ఈ బహుభాషా విధానం మన దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది సమాచారాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుంది అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ చారిత్రక గుర్తింపుతో 'తొలి అక్షరం' ఇప్పుడు సుప్రసిద్ధ దినపత్రికల సరసన నిలిచేందుకు మార్గం సుగమం చేసుకుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.'తొలి అక్షరం' వ్యవస్థాపకులు, చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు దూరదృష్టి,నిరంతర కృషికి లభించిన ఈ గుర్తింపు నిలువెత్తు నిదర్శనమని ఆయన కొనియాడారు. ఒక పత్రిక మూడు భాషల్లో ముద్రించడానికి అనుమతి పొందడం నిజంగా ప్రశంసనీయం అని అన్నారు.ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు అన్ని వర్గాల వారికి సమగ్ర, బహుభాషా వార్తా సేవలను అందించడంలో 'తొలి అక్షరం' అంకితభావాన్ని ఈ విజయం స్పష్టం చేస్తుందని ఆయన నొక్కి చెప్పారు. 'తొలి అక్షరం' బృందానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, త్వరలోనే ఈ పత్రిక రోజువారీగా ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించుకుని, విశేష అభిమానాన్ని పొందాలని ఆకాంక్షించారు.



## దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,జూలై 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం సర్వేపల్లి గ్రామానికి చెందిన నిమ్మ శేఖర్ రెడ్డి మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో తండాలకు నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన

**- చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్**



**తొలిఅక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లా నెక్కొండలోని బంజరపల్లి గ్రామం ధర్మతండ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్ర రాజు, బంజరపల్లి మాజీ సర్పంచ్ బోడ లింగం, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు భూక్య తిరునాల్, భూక్య రమేష్,బోడ జితేందర్, గ్రామపాటి యూత్ అధ్యక్షులు పొన్నాల స్వామి, భూక్య మిట్టు, భూక్య చిట్టిబాబు, బోడ రమేష్,బాబు,బోడ భాస్కర్,బోడ సాగర్, బోడ సదర్లాల్, భూక్య విజన్, గట్టు విజేందర్,కడదూరి సుమన్, బోడ నరసింహ వివిధ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్**



**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 11:** డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ సహకారంతో గ్రామాల్లోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సకాలంలో అందుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అన్నారు మండల కేంద్రంలో సుమారు పదిమందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ మండల యూత్ ప్రెసిడెంట్. మండల ప్రధాన కార్యదర్శి రమేష్. అల్వాల శ్రీనివాస్. కాశ యాకయ్య. డోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ యాకయ్య తోపాటు బాధితులు పాల్గొన్నారు

## ఇందిర నగర్ కాలనీలో వర్షం కురవాలీ అంటూ బతుకమ్మ అడుతున్న మహిళలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఇందిరనగర్ కాలనీలోని మహిళలు శుక్రవారం రోజున మాట్లాడుతూ రాజ్యానికి రైతే రాజు రైతన్న బాగుంటే మనం బాగుంటాము మన కుటుంబాలు బాగుంటాయి అని ఇందిర నగర్ కాలనీ ఆడపడుచులు వర్షాలు కురవాలి రైతు బాగుండాలి సప్త వేదాలు కొలిచిన ఆ వరుణ దేవుణ్ణి వేడుకుంటూ అందరం బాగుండాలని కోరుకుంటున్నామని బ్రతుకమ్మ అడుతు వానదేవుడికి తమ మొర ఆలకించమని వేడుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతం పెరగాలంటే ఉచిత బస్సు సౌకర్యం ముఖ్యం



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,రైట్స్ , రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని, డిమాండ్ చేస్తూ నెక్కొండ మండల తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు పడుతూ, ప్రవేటు పాఠశాల యొక్క బస్సు సౌకర్యంతో ఎక్కువ ఫీజులను వసూలు చేస్తున్న విద్యార్థులను ప్రైవేటు పాఠశాలకే పంపించడం జరుగుతుంది. అవును మండల ఎమ్మార్వో మరియు ఆర్టీసీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పిస్తే హాజరు శాతం పెరిగే ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ, జేఏసీ,నాయకులు ముంజాల రాజేందర్ గౌడ్, రామగిరి. యాదగిరి, స్వామి సంగాల.శివకృష్ణ,కట్కూరి.సునీల్ రోడ్డ. మురళీకృష్ణ పాల్గొన్నారు..సునీల్ రోడ్డ.మురళీకృష్ణ పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే.. సావిత్రి బాయి పూలే.. విగ్రహాలు ఆవిష్కరణ

**• ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా విగ్రహాలు ఆవిష్కరించారు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జులై 11:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి డివిజన్ ఆఫీస్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే....సావిత్రిబాయి పూలే....విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్,కార్య నిర్వాహక అధ్యక్షులు బ్రహ్మేంద్ర, యాదాద్రి జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఆర్.సుధీర్ కుమార్, భువనగిరి డివిజనల్ ఇంజనీర్ సంఘం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా విద్యుత్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మురళి కార్యదర్శి పొట్ట బత్తుల శ్రీనివాస్ హాజరవడం జరిగినది.ఈ కార్యక్రమం భువనగిరి డివిజన్ అధ్యక్షులు ధరణికోట నరేష్, ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి రాకల బాల నరసింహ, కార్యనిర్వక అధ్యక్షులు సిద్ధి లింగం,భానూరి నరసింహ,రేసు శ్రీనివాస్, బత్తిని కిరణ్,కందుల జంగయ్య,కూరాకుల అంజయ్య, పుల్కరం శేఖర్,బీదన శ్రీకాంత్, బోదాసు ఈదయ్య,కూర విశ్వనాధ్,కోలా కమలాకర్,మార్గం సురేందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖలో పనిచేసిన పదవి విరమణ పొందిన డొంకేన బిక్షపతి గౌడ్, కుటుంబానికి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం

**• బీసీ మహాసభ యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయం. ఇది బీసీల చిరకాల స్వప్నం. ఈ నిర్ణయంతో బీసీలకు రాజకీయంగా, సామాజికంగా మరింత ప్రాధాన్యత లభిస్తుంది. బీసీల అభ్యున్నతికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.తెలంగాణలో బీసీ జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో, వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు.

## రామన్నపేట ఎంపీడీవోగా ఏ రాములు బాధ్యతలు స్వీకరణ

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 12:**రామన్నపేట మండల నూతన ఎంపీడీవో గా ఏ .రాములు బాధ్యతలు స్వీకరించినారువారిని వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శు





## మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలపై ఎంఈఓ రత్నమాల నామ మాత్రపు తనిఖీలు

**• ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార ప్రశాంత్**






**తొలి అక్షరం/నెక్కొండ జూలై 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నెక్కొండ ఎంఈఓ ఆఫీస్ ముందు ఎంఈఓ రత్నమాల ని సస్పెండ్ చేయాలని, ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్ అధ్యక్షతన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ.వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో జరుగుతున్న ప్రవేట్ పాఠశాలల దోపిడి గురించి పలుమార్లు ఎంఈఓ దృష్టికి తీసుకువచ్చిన కనీసం స్పందన లేదని, ఆయన అన్నారు. అదేవిధంగా నెక్కొండ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని,తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో విద్యోదయ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ , ఎంఈఓ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఆ పాఠశాలలో పుస్తకాలు ఉన్నప్పటికీ ఎంఈఓ స్వయంగా చూసి కూడ స్పందించకుండా అక్కడి నుండి మౌనంగా వెళ్లిపోవడం జరిగింది. ఈ ఒక్క పాఠశాలే కాదు ఇంకో ప్రైవేటు పాఠశాల కూడా సీ బీఎస్ఈ,అంటూ పర్మిషన్ లేకపోయినా సిబిఎస్ఈ కరికులం అంటూ మండలంలో ఉన్నటువంటి పేద విద్యార్థులను దోపిడీ కి గురి చేస్తున్నటువంటి వైనం . ఈ రకంగా ప్రైవేటు పాఠశాలకు కొమ్ము కాస్తున్న ఎంఈఓ రత్నమాల ని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా విచ్చలవిడిగా మండలంలో పాఠశాలలు యూనిఫామ్స్, బుక్స్ ,వ్యాన్ ఫీజు వంటి ఫీజులతో తల్లిదండ్రులను ఇబ్బందులు చేస్తున్నారని, వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఈఓ కనీసం తన బాధ్యతను కూడా మర్చిపోయి వ్యవహరించడం విడ్డూరమని ఆయన అన్నారు.ఇప్పటికైనా డీఈవో స్పందించి వెంటనే నెక్కొండ ఎంఈఓ రత్నమాల ని సస్పెండ్ చేయాలని అన్నారు.అదేవిధంగా పాఠ్య పుస్తకాల వారి ఇష్టానుసారంగా అమాయకులైన తల్లిదండ్రుల నుండి డబ్బులు వసూలు చేసే దందాను ఆపాలి అని అన్నారు. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున డిఈఓ ఆఫీస్ ముందు వేల మంది విద్యార్థులతో ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షుడు తరుణ్ , సుమన్ , రాజు , కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది

**• బిజెపితోనే అభివృద్ధి పనులు • స్థానిక ఎలక్షన్లలో విజయం మాదే**

**• భాజపా జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై 11:** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇండ్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లుగా చెప్పుకుంటూ సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది అని మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు ఎద్దేవా చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆ శాఖ మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో సుమారు 18 నెలలుగా సర్పంచులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని,గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందని అన్నారు.గ్రామాల్లోని ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వం కోరుకుంటున్నారని, యువత భారతీయ జనతా పార్టీ వైపు చూస్తుందని అన్నారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్ రామచందర్రావు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భాజపా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్,పార్లమెంట్ కో కన్వీనర్ సింగారపు సతీష్,భోగి అనిల్,కారుపల్లి మనోజ్,సురేష్ నాయక్, నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం

**• రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయం. ఇది బీసీల చిరకాల స్వప్నం. ఈ నిర్ణయంతో బీసీలకు రాజకీయంగా, సామాజికంగా మరింత ప్రాధాన్యత లభిస్తుంది. బీసీల అభ్యున్నతికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు.తెలంగాణలో బీసీ జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో, వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు.

## మునిసిపాలిటీ సిబ్బందికి పోషకాహారంపై

# అవగాహన కార్యక్రమం

● మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ● వైద్య శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు ● ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన ముఖ్య అతిథి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి






**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** ఈరోజు మధ్యాహ్నం షాద్ నగర్ మున్సిపల్ ఆఫీసులో షాద్నగర్ మున్సిపల్ కమిషనర్ వి.సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరమునకు, ముఖ్యఅతిథిగా షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి వచ్చి, మునిసిపల్ లో పనిచేస్తున్న ఆర్పి లకు మరియు మున్సిపల్ సిబ్బందికి బ్రెస్ట్ క్యాన్సర్ పైన ఆరోగ్య అవగాహన కల్పించారు. స్త్రీలలో బ్రెస్ట్ క్యాన్సరు మొదటి స్టేజ్ లోనే ఎలా గుర్తుపట్టాలో, సెల్ఫ్ టెస్ట్ ఎలా చేసుకోవాలో, తదుపరి బ్రెస్ట్ స్కానింగ్ గురించి, వారు తీసుకునే పోషక హారముపై అవగాహన కల్పించారు. ఆరోగ్య శిబిరమునకు హాజరైన మున్సిపల్ ఆర్పి లకు మరియు సిబ్బందికి మొత్తం 26 మందికి బీపీ మరియు సుగరు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 18 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 18 మందిలో ముగ్గురికి కాంట్రాక్ట్ ఉంది అని గుర్తించారు. మిగతా వారందరికీ వారి యొక్క ప్రాబ్లమ్స్ కు సంబంధించిన మందులు అందజేశారు అని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, ఎంఎల్ హెచ్పి వైద్య అధికారులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, అప్తాల్ మీక్ ఆఫీసర్ రమేష్, మునిసిపల్ ఆఫీస్ సాయికుమార్, రెహమాన్ , శివ, యాదమ్మ, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, మునిసిపల్ ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు ఇస్తేర్ రాని, విజయలక్ష్మి మరియు ఏ సెంటర్ ఆశాలు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు రాయల చంద్రశేఖర్ వర్ధంతి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 11:** విప్లవ పోరాట యోధుడు రైతు సంఘాల ఆలిండియా కోఆర్డినేషన్ నాయకుడు రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి జులై 16న కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరుగుతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. జులై 16న భద్రాది కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరుగు రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను మహబూబాబాద్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నేడు పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశ నుండే విప్లవోద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని అన్నారు. 6దశాబ్దాల జీవితం 50 సంవత్సరాలు విప్లవోద్యమ కార్యకలాపాలలోనే నడిచిందని అన్నారు. విప్లవోద్యమ అవసరాల రిత్యా అనేక జిల్లాలు మారటమే కాకుండా ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో రహస్య జీవితాన్ని సైతం ఎన్నో కష్టాలకు వచ్చి అనుభవించాడని అన్నారు. రైతాంగ పోరాట ప్రభావంతో వెనక్కి తీసుకున్న మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డి దారిన నేడు మోడీ ప్రభుత్వం అమలుకు పునుకుంటుంటే రైతాంగ సమస్యలపై అపార అనుభవం ఉన్న రాయల చంద్రశేఖర్ లాంటి రైతు నాయకుడు లేని లోటు కనిపిస్తుందని అన్నారు. రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తేవాలని, దేశంలో మతం ముసుగులో మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా ప్రజా, విప్లవ ఉద్యమాన్నిఅభివృద్ధి చేయటంలో రాయల చంద్రశేఖర్ నిర్విరామకృషి సాగించాడని అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లా కంటి సూర్యం, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షులు ఈర్ల వెంకన్న, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోట్ల గౌతం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బూర్గుల మోష, బిట్ల రామచందర్ పాల్గొన్నారు.

# సెలూన్ షాప్ ల కరెంటు పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

● నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న. ● పట్టణ అధ్యక్షులు.. జంపాల గోపి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 11:** సెలూన్ షాపులకు ఇచ్చిన ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులనూ తక్షణమే చెల్లించాలని కరెంటు కార్యాలయంలో, బీసీ వెల్ఫేర్ కార్యాలయం లోని అధికారులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న, పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జంపాల గోపి ఉమ్మడిగా మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణ కులస్తుల నాయి బ్రాహ్మణ వృతి షాపులు నిర్వహిస్తున్న ప్రతి సెలూన్ షాప్ కు ఉచితంగా 250 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలుపుతూ, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ గవర్నమెంట్ గతంలో ఉన్న పెండింగ్ బిల్లులు ఇప్పుడు తక్షణమే చెల్లించాలని కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు సెలూన్ షాపుల కరెంట్ కట్ చేస్తామని దుకాణం యజమానులను ఒత్తిడి పెడుతున్నారని అవేదన వ్యక్త పరుస్తూ, ఇప్పటికైనా తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలుపుతూ,లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జంపాల దర్గేష, ప్రశాంతు, ఉపేందర్, శ్రీను, రంగన్న, నవీను, రమేష్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ ఘన సన్మానం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 11:** ఆత్మ కమిటీ చైర్మన్ గా ఇటీవల నియామకమైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిని పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ ఘన సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లో ఇటీవల మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావులు శాలువా కప్పి, బొకే ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవి అలంకార ప్రాయంగా కాకుండా, రైతులకు ఆధునిక సాంకేతికత పై అవగాహన కల్పించి, వ్యవసాయ రంగంలో సాంకేతిక ను ఉపయోగించే విధంగా మీ కమిటీ క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి విజయ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారధి రెడ్డి పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపాది పునరావాస పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 11:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ప్రవేశపెట్టినదివ్యాంగులకు ఉపాది, పునరావాస పథకం కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కె. శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులు మరియు వయో వృద్ధుల కోసం వ్యవసాయ, దాని అనుబంధ పరిశ్రమలు, సేవ రంగ వ్యాపారాలలో దివ్యాంగులు జీవనోపాది పొందాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి పేర్కొన్నారు. కావున జిల్లా సంక్షేమ శాఖ అధికారిని, మహబూబాబాద్ కార్యాలయంలో దివ్యాంగులకు ఉపాధి, పునరావాస పథకానికి సంబందించిన 22 యూనిట్ల కోసం రూ. 12,30,000/- మంజూరు అయినట్లు తెలిపారు. గత 5 సం. రాల నుండి ప్రభుత్వం ద్వారా ఎలాంటి రుణం పొందని వారు సదరం మెడికల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల దృవీకరణ, రేషన్ కార్డు, ఆదాయం, విద్యార్హత సర్టిఫికెట్లతో ఆన్ లైన్ ద్వారా తేది:14.07.2025 నుండి 31.07.2025 వరకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ . టోస్బ్మ్ . చ్చి. గౌట్. ఇన్ వెబ్ సైట్ లో మాత్రమే ధరఖాస్తులు స్వీకరించబడునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# మృదుస్వభావి,స్నేహశీలి చాగంటి ఏకాంబరం

- పుట్టినరోజు వేడుకలలో భూక్య నరేష్



**తొలి అక్షరం/నెక్కొండ జులై 11:** వరంగల్ జిల్లాని నెక్కొండ మండల కేంద్రానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చాగంటి ఏకాంబరంకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మండల తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్ అదేవిధంగా వరంగల్ జిల్లా లైవ్) లంబాడ ఐక్యవేదిక అధ్యక్షుడు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బర్తే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన, ఫీల్డ్ అసిస్టెంట్ బానోతు నెహ్రు,బానోతు కిషన్, భూక్యా నరేష్ లు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

# రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

- యువజన సంఘాల నాయకుడు జెట్టి శివ ప్రసాద్ యాదవ్



**తొలి అక్షరం/రామన్నపేట జులై 12:** దేశ తొలి సార్వత్రిక ఎన్నికల నాటి నుండి 52ఏళ్ల పాటు అసెంబ్లీ నియోజకవర్గంగా కొనసాగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని రామన్నపేట నియోజకవర్గం 2009 నియోజకవర్గాల పునర్విభజనతో రద్దయి చరిత్రలో కలిసిపోయింది. 1952లో తొలిసారిగా అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడిన రామన్నపేట నియోజకవర్గానికి 2004వరకు 13సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏడుసార్లు, కమ్యూనిస్టులు ఆరుసార్లు విజయం సాధించడం గమనార్హం. 2004వరకు రామన్నపేట, మోత్కూర్, గుండాల, ఆత్మకూర్(ఎం), వలిగొండ మండలాలతో నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట .2009లో పునర్విభజనతో నాలుగు ముక్కలై రద్దయ్యింది. వలిగొండ మండలం భువనగిరి నియోజకవర్గంలో, రామన్నపేట నకిరేకల్ (ఎస్సీ) నియోజకవర్గంలో, మోత్కూర్ తుంగతుర్తి (ఎస్సీ)లో, గుండాల, ఆత్మకూర్ (ఎం)లు ఆలేరు (జనరల్) నియోజకవర్గంలో కలువడంతో కనుమరుగైన రామన్నపేట కేంద్రం తాలుకాగా, మున్సిపాల్టీగా, గ్రేడ్-1పంచాయతీగా, మండల కేంద్రంగా ప్రస్థానం సాగించింది.కాబట్టి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సదుపాయాలు ఉన్న రామన్నపేట నియోజకవర్గ కేంద్రం గా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు.చేయని యెడల రామన్నపేట లోని సబ్బండ వర్గాల ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఉద్యమాలు చేసి యువకులను ఉద్యోగులను మేధావులను అందరిని ఏకం చేసి తెలంగాణ కోసం ఏ విధంగా ఐతే ఉద్యమం చేసామో అంతకు రెట్టింపు ఉత్సహం తో రామన్నపేట గడ్డ పై ఉద్యమాలు చేస్తాం అని తెలియజేసారు

# అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దు





● కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదు






**తొలి అక్షరం/రామన్నపేట జులై 12:** ఆదాని లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ వారికి రామన్నపేట మండల కేంద్రంతోపాటు కొమ్మాయిగూడెం మరియు సిరిపురం గ్రామాల మధ్య గల సర్వే నెంబర్లలలో 575,619, 593, 594,592, 728,585, 586,587,588, 589,590, 108,131,132,130,135, 448,449,450,451, 452,453,447, 446,443, 442, 441,444, 445, ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని, కాలుష్య కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నిస్తే సహించేది లేదని రామన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో అదాని లాజిస్టిక్ కంపెనీ లిమిటెడ్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వవద్దని మండల కేంద్రంలో వేయి సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. అనంతరం సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్, ఎంపీడీవో, రామన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఎంపిటిసీ, పర్యావరణ పరిరక్షణ వేదిక కోకన్వీనర్ ఎండి రెహాన్ మాట్లాడుతూ.. అదాని లాజిస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆన్లైన్లో కంపెనీ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కానీ వారు ఎలాంటి కంపెనీ పెడుతున్నారో స్పష్టంగా దరఖాస్తులో పేర్కొనలేదు. అదాని గ్రూప్ వారు గతంలో కూడా డిపిండిషియా ఇన్ఫ్రాక్చర్ కంపెనీతో లీజ్ తీసుకున్నారు. అలా లీజు తీసుకున్న స్థలంలో అదాని గ్రూప్ వారు అంబుజా సిమెంట్ కంపెనీ పెడతామని కాలుష్య మండలితో గత సంవత్సరం 2024 అక్టోబర్ 23న ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రామన్నపేట మండల ప్రజలు పాల్గొని అధాని గ్రూప్ వారికి అంబుజా సిమెంట్ కంపెనీ పెట్టవద్దని మా కుమ్మడిగా వ్యతిరేకించడం జరిగింది. ఇప్పుడు తిరిగి అధాని గ్రూప్ వారు లాజిస్టిక్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో ఆన్లైన్ లో దరఖాస్తు చేయడం జరిగింది. కానీ ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారన్నది తెలియపరచలేదు. అదాని గ్రూప్ కంపెనీ వారు ఏ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారో ప్రజలకు గ్రామసభ ఏర్పాటుచేసి తెలియపరచాలని డిమాండ్ చేశారు. కాలుష్యకారక కంపెనీలకు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి కాలుష్య కారక ఎలాంటి కంపెనీలకు మండలంలో అనుమతులు ఇవ్వవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లవెంకటేశం, వనం చంద్రశేఖర్, ఎండి జమీరొద్దీన్, ఎండి అక్రమ్, పెద్ద గోని వెంకటేశం, బొడ్డు సాలయ్య, ఎండి నాసర్, కోట సుధాకర్, కూనూరు కృష్ణ, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, లెంకల ప్రవీణ్, డేవిడ్ శేఖర్, మోటె రమేష్, ఎండి మన్సూర్, నోముల ప్రవీణ్, మిర్జా ఇనాయత్ బేగ్, మినుముల సందీప్, అస్లం బేగ్, మోటె మహేష్, ఎండి కరీం, గురుకు శివ, అజర్, లవణం సాయి, నిజామొద్దీన్, గంగాపురం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని,నెల్ల శ్రీవర్ధన్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ..



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రాంచందర్ రావును రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, మచ్చ సుధాకర్ రావు, ఓబిసి మోర్చా నాయకులు, ఓబీసీమోర్చా నాయకులు మల్చాలం మురళి, శ్రీనివాసాచారి, గిరిజన మోర్చా నాయకులు వినోద్ నాయక్,గజ్జల ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## భాష్యం వెంకటాచార్యులు మృతి చాలా బాధాకరం

**- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** భాష్యం వెంకటాచార్యులు ఆకస్మిక మరణం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఈరోజు ఉదయం వారి స్వగృహానికి చేరుకొని వారి యొక్క పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భాష్యం వెంకటాచార్యులు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జి.హెచ్.ఎం.సి. ఆఫీసుల్లోకి బోగస్ రిపోర్టర్లకు నో ఎంట్రీ: మేయర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై11:** జి.హెచ్.ఎం.సి. కార్యాలయాల్లోకి మీడియా ప్రవేశంపై స్టాండింగ్ కమిటీ తీర్మానం మీద వస్తున్న వార్తలపై మేయర్ విజయలక్ష్మి స్పష్టతనిచ్చారు. మీడియా స్వేచ్ఛను అడ్డుకోవడం తమ ఉద్దేశ్యం కాదని, కేవలం బోగస్ విలేకరుల బెడద తగ్గించడమే లక్ష్యమన్నారు. కొందరు నకిలీ రిపోర్టర్లు అధికారులు, బిల్డర్లు, ప్రజలను బ్లాక్మెయిల్ చేసి డబ్బులు దండుకుంటున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని స్టాండింగ్ కమిటీ సభ్యులు కోరారని మేయర్ వివరించారు.

## హన్మకొండ కలెక్టర్‌ను కలిసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ..

**తొలి అక్షరం/హుజురాబాద్జూలై11:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (RTI Sadhana Committee) హన్మకొండ జిల్లా నూతన కార్యవర్గం జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ షేబారిష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్ ప్రజల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించా రు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లక్ష్యాలను, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా తమ కమిటీ ఎలా పనిచేస్తుందో కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం విజయ్, హన్మకొండ జిల్లా సెక్రటరీ కొంగంటి రాజ్‌కుమార్, హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను సదానందం, కమలాపూర్ మండలం అధ్యక్షులు కోవరాజు సాగర్, పెనుకుల మోహన్, నరేష్, మహమ్మద్ గౌస్ ఖాన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- చిత్రపటానికి పాలాభిషేకం
- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు
- ప్రతి పేదవాడి ఇంటికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తాం
- ఎమ్మెల్యే సహకారంతో

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్**



**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 11:** బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో బలహీన వర్గాలకు సామాజిక న్యాయంతెలంగాణ బలహీన వర్గాల పక్షాన పొన్నం ప్రభాకర్ అభినందనలతో కృతజ్ఞతలుస్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆమోదం హర్షనీయంలిచేసిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూబీసీల సామాజిక న్యాయానికి ఆది నుంచి పోరాడి 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్ల ఎన్నికల్లో అమలు అయ్యేలా క్యాబినెట్లో బీసీ శాఖ మంత్రిగా ముఖ్యపాత్ర వహించిన బలహీన వర్గాల బలమైన నాయకుడిగా పొన్నం ప్రభాకర్ పేరు చరిత్రలో నిలుస్తుందిరాబోయే భవిష్యత్తులో బీసీ సామాజిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం శుభపరిణామంఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని ఆ మాట నిలబెట్టుకొని చరిత్రలో ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందిహుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యుడిగా రాష్ట్ర బలహీన వర్గాల మంత్రిగా సామాజిక న్యాయ సూత్రాలను పాటిస్తూ పొన్నం ప్రభాకర్ బలహీన వర్గాల పోరాటాన్ని కోరికలను నెరవేర్చారుపొన్నం ప్రభాకర్ ఉద్యమ అభినందనలతో... తెలంగాణ బలహీన వర్గాలు ఎప్పటికీ రుణపడి ఉంటాయి ఆయన అన్నారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మంత్రి కొండ సురేఖ మంత్రులకు ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్. మరి పేడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్. గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. ఎస్టి సెల్ అధ్యక్షులు దసురు నాయక్. ఎండి ఖాన్. అల్వాల శ్రీనివాస్. సోషల్ మీడియా. అధ్యక్షులు సతీష్. తోట సురేష్ గుండాల బిక్షం. దోమల యాదగిరి. ఏర్పుల ప్రశాంత్. చెలిమిళ్ళ నరేష్. మైదం సురేష్. గుండ గాని వెంకన్న. శేరి రామకృష్ణ. మున్వర్. గౌని యాదగిరి.తోపాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

# నేడు ప్రపంచ జనాభా దినోత్సవం

- ప్రణాళిక బద్ధమైన మాతృత్వం గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం... ఇదే ఇతివృత్తం
- ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో భారీ ర్యాలీ
- ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ వి. విజయలక్ష్మి డిప్యూటీ డిఎంహెచ్ఓ







**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ వి విజయలక్ష్మి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు హెల్త్ స్లొగన్స్ చెప్పుకుంటూ షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి షాద్నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు మనము ఒక ముఖ్యమైన గ్లోబల్ అవసరాన్ని గుర్తిస్తాము అదే వరల్డ్ పాపులేషన్ డే. ప్రతి ఏడాది జూలై 11న జరుపబడే ఈరోజు మనకు ప్రపంచ జనాభా పెరుగుదల దాని ప్రభావాలు, మన బాధ్యతలపై అవగాహన కల్పిస్తుంది. **ప్రపంచ జనాభా దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం** ప్రపంచ జనాభా పెరుగుదల, దాని ప్రభావాలు, మరియు వాటిపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ఈ సంవత్సరము ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ఇతివృత్తం ప్రణాళిక బద్ధమైన మాతృత్వం గర్భాదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం. ఇది ముఖ్యంగా.. జనసంఖ్య నియంత్రణ అవసరం, కుటుంబ సంక్షేమం, లింగ సమానత్వం మరియు వనరుల పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అని, ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ మొట్టమొదట 1989లో మొదలైంది . అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మన సమాజంలో యువతకు వారి జీవితాలు, వారి కుటుంబ ఆకాంక్షలను, సాఫీగా సాధించేందుకు, అవకాశాలు కల్పించడం, ఒక సమానత్వము , ఒక ఆశాపూరిత ప్రపంచంలాంటి సృష్టికి మార్గం చూపడమే ప్రధాన సంకల్పం అని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. యువతకు సరైన విద్య, ఉద్యోగ , ఆరోగ్య సంరక్షణ, యువత వారు అనుకున్న కుటుంబాన్ని నిర్ణయం చేసుకునే హక్కులు కల్పించాలి అని, ఆరోగ్యం కోసం ఒక దృఢమైన వాతావరణాన్ని నిర్మిద్దాం అని, ఒక సారూప్యమైన ప్రపంచం, అందుబాటులో ఉండాలి అని, సామాన్యులకు ప్రత్యేక సేవలు అందించాలి అని, సమానత్వ అధ్యాయాలు పెంచాలని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల్ వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి, డాక్టర్ రాఘవేందర్, ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ సత్యనారాయణ ,డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీష్ , డాక్టర్ సంధ్య , డాక్టర్ ప్రవీణ, డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, బూర్గుల పి హెచ్ ఎన్ మహేశ్వరి, హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ, చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, ఆఫీస్ సిబ్బంది రవికుమార్, గౌస్, లింగం మరియు ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్
- జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ ఎంఓ డాక్టర్ జగదీశ్వర్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 11:** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2025 జూలై 11వ తేదీన ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ లు సంయుక్తంగా ప్రారంభించిన ర్యాలీ, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుంచి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ జనాభా నియంత్రణ అవసరాన్ని గురించి ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 11న "ప్రపంచ జనాభా దినోత్సవం" గా జరుపు కుంటున్నామని జనాభా పెరుగుదల ప్రపంచ సవాళ్లుకు మూలమని పెరిగిపోతున్న జనాభా సమస్య (జనాభా విస్ఫోటనం) దాని వల్ల కలిగే నష్టాల గురించి (నిరుద్యోగం, పౌష్టిక ఆహార లోపం, ఆకలి చావులు) విద్యార్థులకు, యువతకు, ప్రజలకు, సమావేశాల ద్వారా, సమాజాన్ని చైతన్యము చేయడం ద్వారా, ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా, జనాభాను స్థిరీకరించడం జరుగుతుందని, అందుకే ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూలై 11న ఒక నినాధం ద్వారా ప్రపంచ ప్రజలకు సందేశం ఇవ్వడం జరుగుతుందని తెలుపుతూ , కుటుంబ నిర్వహణ, సురక్షిత మాతృత్వం, ఆరోగ్యపూరిత జీవన శైలిపై వివిధ సందేశాలతో ర్యాలీ కొనసాగింది. జనాభా నియంత్రణపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ స్థాయిలో కూడా సమగ్ర కార్యక్రమాలు ఈ నెల 18 వ తేదీ వరకు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ జనాభాను అరికట్టడం ద్వారా వనరులను సక్రమమైన పద్ధతులలో వినియోగిస్తూ, యువతారానికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తూ, దేశాన్ని అభివృద్ధి పదములో నడుపుటకు ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొంటూ, అర్హులైన దంపతులు బిడ్డకు ,బిడ్డకు మధ్య ఎడం కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి, మరొక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ఐఎంఏ హాల్ లో జరిగిన సమావేశానికి జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన జరిగిన సమావేశములో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అంధించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మినారాయణ, వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య విద్యాభోధకులు కె.వి. రాజు, శారధ, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, లోక్య, మనోహర, అరుణ్, అనిల్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియాను అరికట్టాలి:జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జులై 11:** శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని ఐ ఎం ఏ భవనంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ జాతీయ ఫైలేరియా నియంత్రణలో భాగంగా మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వాటి ఉప కేంద్రాల సిబ్బంది, వైద్యాధికారులకు సన్నాహక ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి ముఖ్యంగా మురికి నీటిలో పెరిగే క్యూలెక్స్ దోమ వల్ల ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుందని పరిసరాల పరిశుభ్రత మురుగునీరు నిల్వ ఉండకుండా చూడడం దోమలు పెరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని పూడ్చి వేయడం, ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించి దోమల పెరుగుదలను అరికట్టాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు. ఫైలేరియా వ్యాధిని నియంత్రించడానికి తప్పకుండా డీఈసీ ట్యాబ్లెట్లు మింగించాలని, మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ శిక్షణ జిల్లాలోని కోమట్ల గూడెం, గంగారం, కొత్తగూడ,బయ్యారం, ముల్కనూరు, గంధంపల్లి, పీహెచ్సీలో పరిధిలోని వైద్యాధికారులకు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు, హెచ్ఈఓస్, సూపర్వైజర్స్, ఎం ఎల్ హెచ్ పీ ల కి, ఒకరోజు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని సిబ్బంది అందరూ మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ జోనల్ మలేరియా ఆఫీసర్ , ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ శిరీష పాల్గొని సిబ్బందికి శిక్షణ ఇస్తూ ఈ మధ్యకాలంలో చేసిన సర్వేల ఆధారంగా ఫైలేరియా వ్యాధికి కారణమైన మైక్రోఫైలేరియా ఆనవాళ్లను ఐదు సంవత్సరాల పిల్లల్లో గుర్తించడం జరిగిందని, జిల్లాలో పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని, ప్రతి గ్రామంలో తేదీ 10-08-2025 నుండి 25-08-2025, వరకు డిఇసి టాబ్లెట్లను, ఆల్బెండజోల్, ఐవర్ మెక్టిన్, మింగించడం జరుగుతుందని, పేర్కొంటూ ముఖ్యంగా డీఈసీ టాబ్లెట్లు, రెండు సంవత్సరాలు లోపు పిల్లలకి ఇవ్వకూడదని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ఇవ్వకూడదని, దీర్ఘకాలపు వ్యాధులు ఉన్న వారికి కూడా ఈ టాబ్లెట్లు ఇవ్వకూడదని, పేర్కొనడం జరిగింది. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, కె.వి.రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామక్రిష్ణ, స్వామి, ఫా హీముద్దీన్, లింగారెడ్డి, అనిల్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 42% రిజర్వేషన్ల ఖరారుపై షాద్ నగర్ పట్టణంలో సంబరాలు

- పట్టణ కూడలిపై బీసీల పండుగ సందడి..
- అంబేద్కర్‌కు పూలమాలలు వేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- సీఎం, ఎమ్మెల్యేలకు పాలాభిషేకం చేసిన నేతలు..
- చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేసిన "బీసీసేన" తదితర కాంగ్రెస్ శ్రేణులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** వందల సంఖ్యలో తరలివచ్చిన బీసీల సందడితో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కూడలిపై పండగ వాతావరణం చోటుచేసుకుంది.. జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు.. టపాసుల చప్పుళ్ళు.. డప్పుల మోతలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారు చేస్తే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ సందడి కనిపించింది. నియోజకవర్గ మలుమూలల నుంచి తరలివచ్చిన బీసీ నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు చెప్పారు. వారితో పాటు పట్టణ కూడలికి వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అక్కడ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించిన బీసీ సేన మహిళలు మనస్ఫూర్తిగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు ఇతర నాయకులకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్నది బీసీల రాజ్యమేనని, బీసీలు అన్ని రంగాలలో రాణించి దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద చేరుకుని అక్కడ జ్యోతిబాయ్ పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ చంద్రశేఖర్, బిసి సేన నాయకులు అసెంబ్లీ ఇన్చార్జి కత్తి చంద్రశేఖరప, పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, అసెంబ్లీ ఇన్చార్జ్ వరలక్ష్మి, మండల అధ్యక్షురాలు జలజ, ఉపాధ్యక్షురాలు స్రవంతి, గడ్డమీది రమేష్, సరస్వతి అనురాధ, అరుణ, తంగిడిపల్లి శంకర్, సింధూర, మేకల వెంకటేష్, చంద్రశేఖర్, నర్సింలు, సౌజన్య, మమత, వసంత తదితరులతో పాటు హాజీపల్లి సుదర్శన్ అదేవిధంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం కాంగ్రెస్ సీనియర్ నేత ఆగీర్యల కృష్ణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ తాలూక అధ్యక్షుడు జాకరం చంద్ర శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, దంగు శ్రీనివాస్ యాదవ్, జంగ నర్సింహులు, వీరేశం,కట్ట వెంకటేష్ గౌడ్, అన్నారం రాములు గౌడ్, చెగురి రాఘవేందర్ గౌడ్, అన్నారం రఘు గౌడ్, నల్లమోని శ్రీధర్,అందే మోహన్, రావుల పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నేత జాంగారి రవి, నేతలు గోధ మాధవులు యాదవ్ బసప్పా,మనపటి ప్రదీప్ కుమార్,తుంపల్లి రామచంద్రయ్య,కత్తి చంద్రశేఖర్ అప్ప, కాంగ్రెస్ మహిళా విభాగం నేత లు హర్ష గౌడ్ ,నాగమణి, మంగ మధు, మంగ అశోక్, మనపాటి ప్రదీప్ కుమార్, గడ్డం శ్రీనివాస్, అర్జున్ లక్ష్మ న్,అందే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి
- రామన్నపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



**తొలి అక్షరం/రామన్నపేట జులై 12:** విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు, బోధనారుసుములు విడుదల చేయకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాల నుండి కళాశాల విద్యార్థులకు రావాల్సిన ఉపకారవేతనాలు, బోధనా రుసుంలు సకాలంలో రాకపోవడంతో సుమారుగా 8500 కోట్ల రూపాయలు బకాయిలు పడడం జరిగింది దీని మూలంగా అనేకమంది విద్యార్థులు విద్యకు దూరము అవుతున్నారు. ప్రైవేటు కళాశాలలో చదువు ముగించుకున్న విద్యార్థులకు టీసీలు,సర్టిఫికెట్లు ఇవ్వకుండా డబ్బుల కోసం వేధింపులకు గురి చేస్తున్నారని దీని మూలంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు చేయడానికి ఉంటాయి గాని పేద విద్యార్థులకు చదువుకు పెట్టడానికి ఉండవని ప్రశ్నించారు. ఇప్పటివరకు కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించలేని ప్రభుత్వం విద్యాశాఖను ఏం బాగు చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు బోధన రుసుములు విడుదల చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు తెగుళ్ల శ్రీనివాస్, సాయికుమార్ ,కొండగడప వందన ,కొండగడప చరణ్ ,శివ ,నవదీప్ ,విష్ణువర్ధన్ ,తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించటం చరిత్రాత్మక నిర్ణయం: ప్రభుత్వ సలహాదారు కే. కేశవ రావు

- గాంధీ భవన్‌లో ఘనంగా బీసీ రిజర్వేషన్ సంబరాలు
- రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలి: మంత్రి వాకిటి శ్రీహరి
- సమన్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం: మంత్రి పొన్నం ప్రభాకర్
- సంబరాల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ సమావేశం లో రిజర్వేషన్లు కల్పించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలపటం చరిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవ రావు తెలిపారు. విద్య, ఉద్యోగాలతో పాటు.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడా మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో మంత్రి వాకిటి శ్రీహరి రిజర్వేషన్ పెంపుదలకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ... సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. అదేవిధంగాఎన్నో దశాబ్దాలుగా రిజర్వేషన్ పెంపుదల కోసం ప్రయత్నం చేసి సాధించలేకపోయామని,కానీ నేడు ఎంతో పట్టుదలతో కామారెడ్డి డిక్లరేషన్ అమలుకోసం కోర్టు పరంగా చిక్కులు రాకుండా డెడికేషన్ కమిషన్ నియమించామని తెలిపారు. రిజర్వేషన్ పెంపుదలకు రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సారధ్యంలో రిజర్వేషన్లు అమలుచేసి చిరకాల స్వప్నము సాధించబోతున్నామని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు
- షాద్ నగర్ పట్టణం బీసీ సేన అధ్యక్షులు శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 11:** రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన, చారిత్రాత్మక నిర్ణయం. ఇది బీసీల చిరకాల స్వప్నం. ఈ నిర్ణయంతో బీసీలకు రాజకీయంగా, సామాజికంగా మరింత ప్రాధాన్యత లభిస్తుంది. బీసీల అభ్యున్నతికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. తెలంగాణలో బీసీ జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో, వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు.

# నరేంద్ర విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

- పోతురాజులు వేశాదారణలో అలరించిన చిన్నారులు.





**తొలి అక్షరం/గంగాధర జులై 11:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి గ్రామం నరేంద్ర విద్యాలయంలో విద్యార్థులు శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవత పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. పోతారాజుల వేశాధారణ లో నృత్యం చేశారు. బోనాల విశిష్ట తను పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా బోనాల పాటలతో నృత్యం చేశారు. విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి.పాఠశాల కరస్పాండంట్ జి. గోపాల్ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం: చెల్పూర్ పీహెచ్‌సీలో ర్యాలీ..





**తొలి అక్షరం/హుజూరాబాద్ జూలై 11:** హుజూరాబాద్‌లో, చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుకర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (HEO) హెచ్.ఎస్. తో పాటు ఆశ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ, చిన్న కుటుంబం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. "చిన్న కుటుంబం చింత లేని కుటుంబం", "ముగ్గురు వద్దు, ఇద్దరే ముద్దు" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పిం చారు. **జూలై 14న ఉచిత ఎన్ఎస్వీ శిబిరం..** వచ్చే ఆదివారం, జూలై 14న ఉచిత ఎన్ఎస్వీ (నో-స్కాల్పెల్ వాసెక్టమీ) శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ మధుకర్ తెలిపారు. కుటుంబ నియంత్రణ పద్ధతుల్లో ఎన్ఎస్వీ సురక్షితమైనదని, పురుషులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు తెలియ జేయడానికి పేపర్ స్టేట్‌మెంట్ కూడా విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. **హుజూరాబాద్ ప్రభుత్వ హాస్టళ్లలో ఏసీఎం ఇండోర్ స్ప్రే.** హుజురాబాద్ లోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో శుక్రవారం ఏసీఎం ఇండోర్ స్ప్రే చేయించారు. దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతలో భాగంగా ఈ కార్యక్ర మం చేపట్టారు. డాక్టర్ జరీనా మేడం, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొని పర్యవేక్షించారు. హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ స్ప్రేయింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# కురవి ఉన్నత పాఠశాలలో యోగా రూమ్‌ను ఏర్పాటు చేసిన ఫిజికల్ డైరెక్టర్ రాగం వీరభద్రం

**తొలి అక్షరం/కురవి జూలై11:** శుక్రవారం రోజున కురవి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రాగం వీరభద్రం ఫిజికల్ డైరెక్టర్ దాదాపుగా 5000 రూపాయలు వెచ్చించి తన సొంత ఖర్చులతో యోగా క్రీడా రూమ్ కు కావలసిన కార్పెట్లు ఆటలకు సంబంధించిన చిత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అతనిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ వహీద్ ఉపాధ్యాయులు అభినందించారు.

# కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలి

**● జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**



**తొలి అక్షరం/చెన్నారావుపేట జూలై 11:** మండల కేంద్రంలోని పలు గ్రామాల లో కుక్కలు పెరిగి గొర్రెలు,మేకలపై దాడి చేసిచంపుతున్నాయని వాటి నియంత్రణపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘంట జి.ఎం.పి.ఎస్ఊ వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలని కి చెందిన కోరే బాబు,అల్లి బిక్షపతి గొర్రెల మంద పై కుక్కలు దాడి చేయగా 11 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యాయి, నాలుగు గొర్రెలు చనిపోవడం జరిగింది, విషయం తెలుసుకొని జి.ఎం.పిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,స్థానిక వెటర్నరీ డాక్టర్ మంజుల్ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా గాయపడిన గొర్రెలకు చికిత్స అందించారు, అనంతరం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్,మాట్లాడుతూ...రాష్ట్రంలో,జిల్లాలో గొర్రెల మందల పై కుక్కలు దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు, ఉమ్మడి రాష్ట్రంలో గొర్రెలకు,మేకలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించేదని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క గొర్రె కూడా ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించలేదని అన్నారు, ప్రత్యేక రాష్ట్రంలో గొర్రెల కాపరులకు ఒరిగిందేమీ లేదని ఆయన మండిపడ్డారు, ప్రతి సంవత్సరం గొర్రెలకు ఉచితంగా మూడుసార్లు నటల మందు పంపిణీ చేసేదని, కానీ సంవత్సరం కాలం నుండి నటల మందు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు, ప్రభుత్వ పశు వైద్యశాలలో సరైన మందులు లేక పెంపకం దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు, గొర్రెలు కుక్కల దాడిలో, యాక్సిడెంట్లో, అనేక విధాలుగా చనిపోయిన గొర్రెలకు మూగజీవాలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, ఇప్పటికైనా కుక్కలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయిని నాగరాజు,మంగ జగన్, కుక్కల సతీష్ ఉన్నారు.

# తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం రోజున గిరి ప్రదక్షిణ కార్యక్రమం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** స్వర్ణగిరి దేవస్థానంలో ముందస్తు సమాచారం జై శ్రీమన్నారాయణ, నమో వెంకటేశాయ నమఃయాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో జులై 13 2025 ఆదివారం రోజు శ్రవణా నక్షత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం రోజున ఉదయం 6:00 గంటలకు తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో గిరి ప్రదక్షణ కార్యక్రమం కలదు.ముఖ్య గమనిక 13న ముఖ్యంగా మహిళలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాం. కావున మహిళా భక్తులందరూ 10 నుంచి 12 , 20 మంది వరకు ఒకే రకం చీరలను ధరించి అధిక సంఖ్యలో రాగలరు. ఇలా 10 నుంచి 20 మంది మహిళలు వేరువేరు గ్రూపులుగా చీరల రంగులను ఎంచుకోగలరు. మహిళలందరిచే కోలాటాలతో గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుంది. అలాగే చిన్నపిల్లలకు శ్రీకృష్ణుడి వేషం , శ్రీరాముడివేశం , వెంకటేశ్వర స్వామి వేషం సత్యభామల వేషంలి మరె ఇతర వేషధారణలతో పిల్లలను తీసుకు రాగలరు. ఆ రోజు వేకువజామున స్వర్ణగిరి దివ్య క్షేత్రం కు రాగలరు. 13న గిరి ప్రదక్షణలో పాల్గొనాలనుకునే భక్తులందరూ హిందూ సాంప్రదాయ దుస్తులతో స్వామివారి పాదాల వద్దకు రాగలరు.

# విద్యార్థులకు దుస్తులు, నోటు పుస్తకాల పంపిణీ

**● మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపూర్ తండా (ఏటిగడ్డ తండా) విద్యార్థులకు రాజ్యలక్ష్మి డ్రెస్సెస్ రవి,మైస శ్రీనివాస్, తోడిటి వెంకన్న,సహకారంతో దుస్తులు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామాగ్రి అందించారు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూలై 11:** ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ ఏటిగడ్డ తండా పాఠశాలలో ఉపాధ్యాయురాలు మాధవి, చెన్నై ప్రాంతం నుంచి వలస వచ్చిన విద్యార్థులను బడిలో చేర్పించి చదువు చెబుతున్నారని, వారికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. నిరుపేదలైన వారికి కొంత చేయూతని ఇవ్వాలనే ఉద్దేశంతో చదువుకోడానికి అవసరమైన కొన్ని వస్తువులు అందజేశామన్నారు. తండావాసులు ఇక్కడ బడిని బ్రతికించుకోవడానికి కృషి చేయాలని, వారి పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు దుస్తులు,నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, సిఆర్పి అరుణ, "గుడ్ ఫ్రెండ్" వాకర్స్ దేవ్ సింగ్, రాంబాబు, కిషన్, జానీ, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, అంగన్వాడి టీచర్, ఆయా, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.




# గురు పౌర్ణమి సందర్భంగా గురువుకి చిరు సన్మానం

**● సెవంత్ బ్యాచ్ విద్యార్థుల చిరు సన్మానం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా గురు పూజోత్సవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర: గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమ: అంటునే వారు 'గు' అంటే చీకటి,'రు' అంటే ఆ చీకటిని అడ్డగించేవారు అని అర్థం...అజ్ఞానం అనే చీకటిని తొలగించే గురువులందరికీ శ్రీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు అని తెలియజేసారు. 1998 సంవత్సరంలో చదువు చెప్పిన ఉపాధ్యాయులు అమృతంకి గురు పౌర్ణమి సందర్భంగా 1998సంవత్సరం యొక్క సెవెంత్ బ్యాచ్ నుండి చిరు సన్మానం.సన్మానించిన గుదే మధుసుదన్ యాదవ్, కృష్ణ, పండు, తదితర విద్యార్థులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలో మధ్యాహ్నం భోజనం పరిశీలన

**● విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కాంగ్రెసు పార్టీ మహిళ నాయకురాలు దూడల అనిత**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాశిపేట గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను మహిళా కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు దూడల అనిత సందర్శించి హై స్కూల్ లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం, అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై ఏదైనా సమస్యలు ఉన్నాయా, విద్యార్థులకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము లేని రేవంత్ సర్కార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ కోటా 42 శాతం బిల్లు పార్లమెంటులో ఆమోదింపజేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అలా చేయకుండా రాష్ట్ర మంత్రివర్గంచే ఆర్డినెన్స్ తీసుకువచ్చిన తెలంగాణలోని బీసీలను మరియు అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నంని బిఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మరియు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రతి కంఠం శాంతన్ రాజు, చుంచు నాగరాజు, సింగారం మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, కొరటికల్ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుడ్డేటి శ్రీనివాస్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుంప పరుశురాములు, సీనియర్ నాయకులు నాతి స్వామి గౌడ్, మహేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, విద్యార్థి నాయకులు గడ్డం సతీష్, నాతి మల్లికార్జున్, యాట మల్లేష్, ఎర్ర నవీన్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించడంతో ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రేవంత్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్ , మహేష్ కుమార్ గౌడ్ ,చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ , మండల పార్టీ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## మాజీ మంత్రి మోత్కుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ సభ్యులు పూర్ణ చందర్ రాజు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** యాదాద్రి భువనగిరి జిల్లా మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహు లు జన్మదినోత్సవం యాదగిరిగుట్టలో ఆత్మకూరు (ఎం)మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు , రైతు నాయకులు మామిడి అంజిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## మాజీ మంత్రి మోత్కుపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిజెయు అధ్యక్షులు షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జులై 11:** మాజీ మంత్రివర్యులు, ప్రజానేత,మోత్కుపల్లి నర్సింహులు జన్మదిన వేడుకలు సన్నిధి హొటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని మోత్కుపల్లి నరసింహులుకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు భాను, బురాన్, నర్సింహా, నబి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ ఇంచార్జ్ సంపత్ కుమార్‌ని కలిసిన మండల కాంగ్రెసు నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** ఏ ఐ సీ సీ ఇంచార్జ్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంపత్ కుమార్ ని శుక్రవారం రోజున మార్యాద పూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కలిసిన మండల కాంగ్రెసు పార్టీ నాయకులు.

## మోత్కూర్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కొంపెల్లి సతీష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం శుక్రవారం రోజున మోత్కూర్ పోలీసు స్టేషన్ కి నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కొంపెల్లి సతీష్.